


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.


మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 313 | జులై 11 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# జిల్లాలో అనుమతి లేకుండా ఫిజిక్స్ వాలా ఒక్కటే ఉందా...?




- అనుమతి లేకుండా మా కాలేజీ ఒకటే ఉందా ...?
- అన్ని కాలేజీలు మూసేస్తే మేము ముసి వేస్తాం...?
- అధికారులందరికీ తెలిసే ఫిజిక్స్ వాలా విద్యపిట్ నడిపిస్తున్నారు...?
- అనుమతి లేని ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీని ముట్టుకునే దమ్ము అదికారులకు లేదటా...?
- డిఐఈఓ నే మా మనిషి అని అంటున్నా ఫిజిక్స్ వాలా ప్రిన్సిపాల్..?
- మన దునియా ప్రతినిధితో ఫిజిక్స్ వాలా విద్యపిట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వింత వ్యాఖ్యలు...?

**మన దునియా/హనుమకొండ ప్రతినిధి:**

హనుమకొండ జిల్లాలో ఎలాంటి అనుమతి లేకుండా ఫిజిక్స్ వాలా విద్యాపీట్ జూనియర్ కాలేజీ నిర్వహిస్తున్న విషయం తెలిసింది అధికారు లు అందరూ ఫిజిక్స్ వాలా యజమాన్యం చేతిలోనే ఉన్నారట ఫిజిక్స్ వాలా ఒక్కటే అనుమతి లేకుండా నడుస్తుందా జిల్లాలో నడిచే చాలా జూనియర్ కాలేజిలు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అన్ని కాలేజీ లను ముసి వేస్తే అప్పుడు ఫిజిక్స్ వాలా విద్యార్థి జూనియర్ కాలేజీ మూసివేస్తాం అంటున్న ఫిజిక్స్ వాలా విద్యాపీట్ ప్రిన్సిపాల్ అదికారులు అందరికీ తెలిసే ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీనీ నడిపిస్తున్నారు. అధికారులకు ఫిజిక్స్ అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకునే దమ్మూ లేదంటూ డి ఐ ఈ ఓ ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ కి పూర్తిగా సపోర్ట్ గా ఉన్నాడు అని ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వ్యాఖ్యానిస్తున్నారు మన దునియా ప్రతినిదితో అధికారులందరికీ తెలిసే ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ నిర్వహిస్తున్నామని చెప్పటం కొసమెరుపు, ఇప్పటికైనా రాష్ట్రస్థాయి అధికారులు రంగంలోకి దిగి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు అధికారులు ఇలాగే ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోకుంటే విద్యార్థుల జీవితాలు అధికారుల చేతిలోనే ఉన్నాయి

## అధికారుల మోనం... విద్యార్థుల భవిష్యత్తు అంధకారం!

## ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మొలకెత్తనివ్వం: సీఎం రేవంత్ రెడ్డి!

**మన దునియా,ఖమ్మం జిల్లా:జులై 10**

తెలంగాణలో రాష్ట్రం లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి, సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 182 అసెంబ్లీ స్థానాలకు 117 సీట్లు గెలిచి రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు భరోసా తుది విడత నిధులను బటన్ నొక్కి రేవంత్ రెడ్డి, విడుదల చేశారు. అనంతరం భారీ

(మిగతా 2వ పేజీలో..)



## నా నోరు మూయించాలంటే.. నన్ను చంపాలి: బీజేపీపై మమత ఫైర్

- అభిషేక్, మహువా, కల్యాణ్ బెనర్జీలను లక్ష్యంగా చేసుకున్నారని మమత ఆరోపణ
- 2026 బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ ఓట్లను దోచుకుని అధికారంలోకి వచ్చిందని విమర్శ
- టీఎంసీ నేతల ఫిరాయింపుల మధ్య వీడియో సందేశం విడుదల చేసిన మమత
- టీఎంసీకి రాజీనామా చేసిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరిక



(మిగతా 2వ పేజీలో..)

## కరూర్ తొక్కిసలాట ఘటన..

**సీఎం విజయ్ సంచలన కామెంట్లు..**

**మన దునియా,తమిళనాడు:జులై 10**

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ కరూర్‌లో పర్యటించారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులకు ఉద్యోగ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. కరూర్ ఘటన తనను ఎంతో బాధించిందని అన్నారు. ఈ ఘటనను డీఎంకే పార్టీ రాజకీయం చేసిందంటూ మండిపడ్డారు. తొక్కిసలాటకు తనను బాధ్యుడిని చేయాలని

(మిగతా 2వ పేజీలో..)




## ఆసీస్ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ప్రధాని మోదీ అరుదైన కానుక.. 20 ఏళ్ల నాటి జ్ఞాపకం

- స్టీవ్ వాకు 20 ఏళ్ల నాటి ఫొటోను బహూకరించిన ప్రధాని మోదీ
- ఆసీస్ ప్రధానితో కలిసి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పర్యటన
- చెన్నైలో తొలిసారిగా బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ నిర్వహణకు నిర్ణయం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఆస్ట్రేలియా పర్యటనలో ఆ దేశ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ఓ అరుదైన కానుకను అందజేసి ఆశ్చర్యపరిచారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం తామిద్దరూ తొలిసారి కలుసుకున్నప్పటి

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మొలకెత్తనివ్వం: సీఎం రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... తెలంగాణలో పదేళ్ల పాటు బీఆర్ ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ రెడ్డి, అన్నారు. వారిపాలనలో రైతుల కు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023 లో ఓ అద్భుతం జరిగింది. కాంగ్రెస్ పార్టీ లోకి అడుగుపెట్టిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వెంట ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్ళీ మొలకెత్తనివ్వ రు.2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బు మూటలను కాంగ్రెస్ తట్టుకోలేదని కొందరు అన్నారు. అయితే, 65 సీట్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పి మరీ గెలిచి చూ పించాం. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి గుండు సున్నా వచ్చే లా చేశామన్నారు. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు. తెలంగాణలో 2029 జూన్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు వస్తాయి. 2029లో జరిగే కురుక్షేత్రంలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే. పార్లమెంట్ సీట్లు 26, అసెంబ్లీవి 182కి పెరుగుతాయి. 182లో 117 సీట్లు గెలిచి రెండోసారి ప్రజాపాలన వస్తుంది. భద్రాచల రాముడిపై ఆన.. ఇది కాంగ్రెస్ కార్యకర్తల ప్రతిజ్ఞ అన్నారు . కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళా నికి తొక్కుతాం. పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌లో బంధిం చాం. ఆ పాపాల భైరవుడికి ఇకపై విముక్తి లేదు. ఆనాడు వరి వేస్తే.. ఉరి వేసినట్లే అని కేసీఆర్ అన్నారు. కానీ మేం వ్యవసాయం దండగ కాదు.. పండుగ అన్నాం. పేదలకు సన్నబియ్యం, వడ్లకు బోనస్ అందిస్తున్నాం.అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్ల ల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభు త్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్ల పై పడి తెగ తిరుగుతు న్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విషప్రచారం చేశారు. ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.. సలసల మాడి పోతా రు. ఉచిత కరెం ట్ కాంగ్రెస్ పేటెంట్. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పా రు. ఇప్పుడు పొంగు లేటి 7 లక్షల ఇందిర మ్మ ఇళ్లు కట్టిస్తున్నా రని అన్నారు.కన్నెపల్లి పంప్‌హౌస్ లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి వాక్యానించారు.బీజేపీ లో చేరెందుకు హరీశ్ రావు, మంతనాలు జరుపుతున్నారో, లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన..

(మొదటి పేజీ తరువాయి)

డీఎంకే విశ్వ ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. తనకు ప్రజలే ముఖ్యమని, డబ్బు కాదని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ప్రజల కోసమే కరూర్‌కు వచ్చానని చెప్పారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'ఘటన జరిగిన రోజు ఎవరు ఆదేశాలు ఇచ్చారు?.. ఎవరు బాధ్యులు?. కరూర్ పోలీసులను నేను నమ్మాను. దానివల్ల నన్ను నమ్మినవారిని కోల్పోయా. పోలీసులు నన్ను కరూర్‌లో ప్రవేశించకుండా అడ్డుకుని ఉండొచ్చు. కానీ, వాళ్లు అలా చేయలేదు. సభను రద్దు చేసే అన్ని హక్కులు వారికి ఉన్నాయి. కానీ, వాళ్లు రద్దు చేయలేదు. పైగా నన్ను లోపలికి రానిచ్చారు. ఈ సంఘటనకు నిజమైన బాధ్యులు ఎవరు? ఎవరు చేశారిదంతా?'.. 'నేను ఇంట్లో బాధతో అల్లాడిపోతున్న సమయంలో దారుణంగా విమర్శించారు. ఇంట్లో దాక్కున్నానని అన్నారు. సరిపడా పోలీసులను బందోబస్తు కోసం పంపలేదు?. కానీ, సిగ్గులేకుండా నన్ను నిందిస్తున్నారు. ఎమ్‌కే స్టాలిన్ అసెంబ్లీలో దీనిపై రాజకీయాలు చేశారు. నా రాజకీయ ప్రత్యర్థులు, పోలీసులు కలిసి కరూర్ తొక్కిసలాటకు కారణమయ్యారు. తమిళనాడును డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు దోచుకున్నాయి. ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు ఉండవు' అని అన్నారు..

## ఆసీస్ క్రికెట్ దిగ్గజం స్టీవ్ వాకు ప్రధాని మోదీ అరుదైన కానుక.. 20 ఏళ్ల నాటి జ్ఞాపకం

(మొదటి పేజీ తరువాయి)

మధుర స్మృతిని గుర్తు చేస్తూ, ఆ ఫొటోను ఫ్రేమ్ చేయించి శుక్రవారం ఆయనకు బహూకరించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)ను సందర్శించిన సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్టీవ్ వా ఆయనతో భేటీ అయ్యారు. ఆనాటి స్మృతులను నెమరువేసుకుంటూ ప్రధాని మోదీ అందించిన ఈ వ్యక్తిగత బహుమతికి స్టీవ్ వా మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు యువ క్రీడాకారులతో సంభాషించారు. క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్న అథ్లెట్లను వారు ఉత్సాహపరిచారు. ఇదే వేదికపై 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను కూడా ఆవిష్కరించారు. ఈ పర్యటన సందర్భంగా క్రికెట్ ప్రేమికులకు మరో తీపి కబురు అందింది. 2026-27 బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) సీజన్ ప్రారంభ మ్యాచ్‌ను చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో నిర్వహించనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య ఈ పోరు సాగనుంది. ఆస్ట్రేలియా గడ్డ వెలుపల బీబీఎల్ మ్యాచ్ నిర్వహించడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.


# నా నోరు మూయించాలంటే.. నన్ను చంపాలి: బీజేపీపై మమత ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎదుర్కొంటున్న అంతర్గత సంక్షోభం మధ్య ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తన నోరు మూయించాలంటే తనను చంపాల్సిందేనని వ్యాఖ్యానించారు. పార్టీ నేతలను భయపెట్టేందుకు, వేధించేందుకు బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.వీడియో సందేశం ద్వారా మాట్లాడిన మమతా బెనర్జీ.. టీఎంసీని వీడి బీజేపీలో చేరని వారికి శుభాకాంక్షలు తెలిపారు. తనపై, పార్టీపై ఒత్తిడి తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ.. "నన్ను మౌనంగా చేయాలంటే నన్ను చంపాల్సిందే. అందుకోసం కూడా మీరు ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా వదల్లేదు" అని వ్యాఖ్యానించారు.లోక్‌సభ సభ్యులు అభిషేక్ బెనర్జీ, మహువా మొయిత్రా, కల్యాణ్ బెనర్జీలతో పాటు తన ఇంటిని కూడా లక్ష్యంగా చేసుకున్నారని మమత ఆరోపించారు. తమ పార్టీ నాయకులను నిరంతరం వేధిస్తున్నారని విమర్శించారు.2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చిందని మమత ఆరోపించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను దుర్వినియోగం చేసి, కేంద్ర బలగాల సహాయంతో కౌంటింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఎన్నికలను ప్రభావితం చేసిందని విమర్శించారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద కూడా ఉన్నాయని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం అనంతరం ఆ పార్టీలో సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడగా, కొందరు పార్టీ నాయకత్వం, ముఖ్యంగా అభిషేక్ బెనర్జీపై విమర్శలు చేశారు. పార్టీలో అవినీతి పెరిగిందని కూడా ఆరోపించారు. మరోవైపు టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులు సుఖేందు శేఖర్ రాయ్, సుష్మితా దేవ్, ప్రకాశ్ చిక్ బరైక్ గురువారం బీజేపీలో చేరారు. అనంతరం జులై 24న జరగనున్న రాజ్యసభ ఉప ఎన్నికలకు బీజేపీ వారిని అభ్యర్థులుగా ప్రకటించింది.

# ఏపీలో మళ్లీ కరోనా కలకలం.. కడప, రాజంపేటల్లో కోవిడ్ లక్షణాలతో ఇద్దరి మృతి!

**ఏపీలో మళ్లీ కలకలం రేపుతున్న కరోనా**
**తీవ్ర కరోనా లక్షణాలతో చికిత్స పొందుతూ ఇద్దరి మృతి**
**ప్రైమరీ కాంటాక్ట్స్ వివరాలను సేకరిస్తున్న మెడికల్ టీమ్స్**



ప్రపంచాన్ని ఒకప్పుడు వణికించిన కరోనా వైరస్ ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా కడప జిల్లాలో కోవిడ్ తరహా లక్షణాలతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.వివరాల్లోకి వెళితే... జిల్లాలో ఇటీవల కొందరికి అనుమానంతో చేసిన ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో ఐదుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఇదిలా ఉండగా, కడప నగరంతో పాటు రాజంపేట ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్రమైన కరోనా లక్షణాలతో బాధపడుతూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.ఒకేసారి ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. కడప, రాజంపేటల్లోని బాధిత ప్రాంతాలలో స్పెషల్ మెడికల్ టీమ్స్ పర్యటిస్తున్నాయి. మృతుల కుటుంబ సభ్యులతో పాటు, వారితో ప్రాథమికంగా పరిచయం ఉన్నవారి (ప్రైమరీ కాంటాక్స్) వివరాలను సేకరిస్తున్నారు. స్థానికంగా ఎవరికైనా జ్వరం, దగ్గు, శ్వాసకోస సమస్యలు ఉన్నాయా అనే అంశంపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మరణానికి గల కచ్చితమైన కారణాలు, వైరస్ యొక్క కొత్త వేరియంట్ ఏమైనా ఉందా అనే కోణాన్ని నిర్ధారించుకోవడానికి బాధితుల నమూనాలను సేకరించి, పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. అయితే, జిల్లాలో కరోనా వైరస్ వ్యాప్తి, ఈ మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. అధికారులు అధికారికంగా నిర్ధారించే వరకు ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

# ఎల్ నినో భయాలు పటాపంచలు.. దేశవ్యాప్తంగా వరుణుడి బీభత్సం.. జులైలోనే రికార్డు వర్షపాతం!

భారతదేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడం, 'ఎల్ నినో' ప్రభావం బలంగా ఉండటంతో తీవ్ర కరవు ముప్పు పొంచి ఉందేమోనని వాతావరణ శాస్త్రవేత్తలు జూన్ నెల వరకు తీవ్ర ఆందోళన చెందారు. కానీ, జులై నెల ప్రారంభం కాగానే సీన్ పూర్తిగా మారిపోయింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు అసాధారణ వేగంతో పుంజుకుని, దేశం మొత్తాన్ని చుట్టేయడమే కాకుండా రికార్డు స్థాయి వర్షపాతాన్ని నమోదు చేస్తున్నాయి. జూన్ నాటి వర్షపాత లోటును భర్తీ చేస్తూ.. జులై 1 నుండి 8 మధ్య దేశంలో సాధారణం కంటే 42 శాతం అధిక వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా ముంబై నగరంలో వర్షాల ఉద్ధృతి మునుపెన్నడూ లేని విధంగా ఉంది. జులై 1 నుండి 7 మధ్య కేవలం వారం రోజుల్లోనే కొలాబా అబ్జర్వేటరీలో 791 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది ఆ ప్రాంత సగటు జులై నెల మొత్తం వర్షపాతం (768.5 మి.మీ) కంటే ఎక్కువ. దేశ రాజధాని ఢిల్లీలోనూ జులై మొదటి వారంలోనే సాధారణం కంటే 23 శాతం అదనంగా (39.9 మి.మీ) వర్షం కురిసింది. మధ్య భారతం, దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.సాధారణంగా భారత రుతుపవనాలను బలహీనపరిచే 'ఎల్ నినో' ప్రభావం ఉన్నప్పటికీ ఇంత భారీ వర్షాలు కురవడానికి గల కారణాలను వాతావరణ శాస్త్రవేత్తలు విశ్లేషించారు. ఎల్ నినో అనేది రుతుపవనాల రాకను, వర్షం కురిసే రోజుల సంఖ్యను మాత్రమే ప్రభావితం చేస్తుందని, కానీ వర్షం తీవ్రతను కాదని వారు స్పష్టం చేశారు. గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) కారణంగా భారత రుతుపవనాల తీరు శాశ్వతంగా మారిపోయిందని వారు చెబుతున్నారు. వేడెక్కుతున్న వాతావరణం ఎక్కువ తేమను పట్టి ఉంచుకోగలదని, అలాగే అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల మేఘాలకు అపారమైన నీటి ఆవిరి లభిస్తోందని తెలిపారు. దీనివల్ల గతంలో లాగా సీజన్ అంతా సమానంగా వర్షాలు పడకుండా.. కేవలం తక్కువ రోజుల్లోనే అత్యంత తీవ్రమైన వర్షాలు కురుస్తున్నాయని, ఇది నగరాలను ముంచెత్తుతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.



# హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 30 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ!

**మన దునియా,హైదరాబాద్:జులై 10**

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు చేపట్టారు. 30 మంది ఇన్‌స్పెక్టర్లను వివిధ విభాగాలు, పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం గాంధీనగర్, చిక్కడ పల్లి, అత్తాపూర్, సైఫాబాద్, చాంద్రాయ ణగుట్ట, ఫలక్‌నుమా, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, బోర బండ, పంజాగుట్ట, మాదన్నపేట, ఆదిబట్ల తదితర పోలీస్ స్టేషన్లలో ఎస్‌హెచ్‌వో లను మార్చారు. అలాగే ట్రాఫిక్ అడ్మిన్, సైబర్ క్రైమ్స్, సెక్రటేరి యట్ సెక్యూరిటీ, ఉమెన్ సేఫ్టీ వింగ్, ఐటీ సెల్, స్పెషల్ బ్రాంచ్ వంటి విభాగా లకు పలువురు ఇన్‌స్పెక్టర్లను నియమించారు. బదిలీ అయినవారు తక్షణమే రిలీవ్ అయ్యి.. కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




తెలిసిన వివరాల ప్రకారం....

1)గాంధీనగర్ ఎస్‌హెచ్‌వోగా సీహెచ్ సురేశ్‌బాబు

2. )ట్రాఫిక్ అడ్మిన్‌గా ఎన్. బోస్ కిరణ్

3. )సీఎం నివాస భద్రత విభాగానికి ఎం. మల్లేశం

4. )చిక్కడపల్లి ఎస్‌హెచ్‌వోగా ఎల్. మధుబాబు

5. )అత్తాపూర్ ఎస్‌హెచ్‌వోగా ఎ. సీతయ్య

6. )సైఫాబాద్ ఎస్‌హెచ్‌వోగా కె. నాగేశ్వర్‌రావు

7. )సీసీఎస్ (డీడీ)కి టి. అశోక్‌కుమార్

8) లాలాగూడ ఎస్‌హెచ్‌వోగా బి. రవికిరణ్

9. )సచివాలయ భద్రత విభాగానికి ఆర్. గోపి

10. )చాంద్రాయణగుట్ట ఎస్‌హెచ్‌వోగా ఆర్. రవీందర్

11. )ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బి. సత్యనారాయణ

12. )మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌వోగా సి. శ్రీనివాస్

13. )స్పెషల్ బ్రాంచ్‌కు ఈ. జంగయ్య

14. )ఫలక్‌నుమా ఎస్‌హెచ్‌వోగా ఎం. అప్పలనాయుడు

15. )స్పెషల్ బ్రాంచ్‌కు ఎన్. శ్రేయ

16. )రాజేంద్రనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా పి. నవీన్‌కుమార్

17. )సైబర్ క్రైమ్స్‌కు ఎం. సురేందర్

18. )బోరబండ ఎస్‌హెచ్‌వోగా బి. రవికుమార్

19. )ఐటీ సెల్‌కు ఎం. రామకృష్ణ

20. )పంజాగుట్ట ఎస్‌హెచ్‌వోగా ఈ. జహంగీర్ యాదవ్ తో పాటు....

21. )స్పెషల్ బ్రాంచ్‌కు జి. హరీశ్

22. )బహదూర్‌పురా ఎస్‌హెచ్‌వోగా టి. శ్రీనాథ్‌రెడ్డి

23. )ఆర్‌జీఐఏ అవుట్‌పోస్ట్ ఎస్‌హెచ్‌వోగా బి. కిరణ్‌కుమార్

24. )సీఎస్‌డబ్ల్యూకు బి. మురళీధర్

25. )మాదన్నపేట ఎస్‌హెచ్‌వోగా ఎస్‌కే. ముజీబ్-ఉర్-రెహమాన్

26. )ట్రాఫిక్ అడ్మిన్‌గా పి. అంజనేయులు

27. )కాచిగూడ డీఐగా కె.ఎం. రాఘవేంద్ర

28. )గోషామహల్ టీటీఐగా ఎండీ. షకీర్ అలీ

29. )ఆదిబట్ల ఎస్‌హెచ్‌వోగా ఎస్. రమేష్

30. )మలక్‌పేట్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోగా కె. ఆదిరెడ్డి. వారికి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు.

# పోడు రైతులకు పట్టాలు, క్రాప్ లోన్లు వెంటనే ఇవ్వాలి: సీపీఎం

- **ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, రైతులకు ఎరువులు--విత్తనాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జులై 10:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల సీపీఎం కమిటీ సమావేశం శుక్రవారం అంబటి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు కనికారపు అశోక్ మాట్లాడుతూ, మండలంలోని ముడిమడుగు, కలమడుగు, తపలాపూర్, కవ్వాల్, గడ్డంగూడెం, సింగరాయిపేట, కొత్తపేట, కొల్లంగూడ తదితర గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా పోడు సాగు చేస్తున్న ఆదివాసులు, పేద రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే భూ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు లేకపోవడంతో రైతులకు క్రాప్ లోన్లు, ఎరువులు, సబ్సిడీలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోడు సాగు చేస్తున్న రైతులను ఫారెస్ట్ అధికారులు బెదిరించడం, వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం తగదని, రైతులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆదివాసుల భూముల విషయంలో అనవసర జోక్యం చేసుకుంటే తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు విత్తనాలు, ఎరువులు తగినంతగా అందుబాటులో లేవని, వ్యవసాయ శాఖ వెంటనే స్పందించి అవసరమైన సరఫరా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొండగొర్ల లింగన్న మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదన్నారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ముఖ్యంగా బాలురు--బాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు సరిగా లేవని తమ సర్వేలో వెల్లడైందని చెప్పారు. వర్షాకాలంలో విషజ్వరాల ముప్పు దృష్ట్యా జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన సంఖ్యలో వైద్యులు, మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు కే. బుచ్చన్న, మంగిడి జయ, వి. ప్రమీల, హత్రం రాజు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లాలో భర్తను కొట్టి చంపిన భార్య!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:జులై 10**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వేధింపులు తాళలేక ఓ భార్య తన భర్తను కొట్టి చంపింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కదంబపూర్ (కాశిపల్లి) గ్రామానికి చెందిన సయ్యద్ గోరేమియా, తన భార్య గోరిబీకి ఇంటి కలహాలతో సంవత్సర కాలంగా గొడవలు జరుగుతున్నాయి, దీంతో గోరిమియా గత కొంతకాలంగా జగిత్యాలలో ఉండగా.. రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు ఈ క్రమంలో గురువారం రాత్రి మద్యం సేవించి వచ్చి భార్యతో గొడవ పడగా వేధింపులు తట్టుకోలేక భార్య గోరేబి మట్టి పెల్లలతో భర్త తలపై కొట్టి చంపింది. ఈ ఘటనలో సయ్యద్ అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. సమాచారం అందు కున్న పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భార్య గోరేబి, కుమారుడు సయ్యద్‌అలీ,ని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వేధిం పుల కారణంగానే హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# నేడు తుది రైతు భరోసా నిధులు!

**మన దునియా,హైదరాబాద్:జులై 10**



తెలంగాణ రాష్ట్రంలో వానకాలం సీజన్ పంటల పెట్టుబడి కోసం రైతు భరోసా సహాయం శుక్రవారం నాటితో పూర్తి కానుం ది. గత నెల 30న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తొలి విడత సహాయం ఆరంభమైంది. తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయ లను జమ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనికి అను గుణంగా ఇప్పటికే 8 ఎకరాల వరకు సహాయం విడుదల కాగా..... శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభలో సీఎం తుది విడత 1009 కోట్లు విడుదల చేయనున్నారు. దీంతో కలిపి మొత్తం సహాయం 8,759 కోట్లకు చేరనుంది . మొత్తం 1.45 కోట్ల ఎకరాల మేరకు భూములున్న 74 లక్షల మంది రైతులకు సాయం అందింది. రైతు భరోసా కోసం కొత్తగా నమోదయ్యే వారికి, సాంకేతిక కారణాలతో సాయం నిలిచిన వారికి తర్వా త నిధులు విడుదల చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్న పార్టీల మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. రైతుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,విత్తనం దశ నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు అండగా నిలుస్తోందన్నారు.

# వ్యవసాయ బావిలో పడి 10 ఏళ్ల బాలుడు మృతి

**కామన్‌పల్లిలో విషాదం.. పేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జూలై 11:**



మంచిర్యాల జిల్లా మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి పదేళ్ల బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కామన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్, శైలజ దంపతుల కుమారుడు భూక్య సాయి విఘ్నేష్ (10) పాఠశాలకు సెలవు కావడంతో మరో బాలుడితో కలిసి సమీపంలోని తేజావత్ శ్రీనివాస్ వ్యవసాయ బావి వద్ద చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకున్న జన్నారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జన్నారం ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో ఉండగా, తల్లి శైలజ గ్రామంలో రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏకైక కుమారుడు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు అందరినీ కలచివేశాయి. ఈ కుటుంబం అత్యంత పేదరికంలో జీవిస్తోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డిని కలిసిన రామడుగు గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం

- ఇటీవల నూతనంగా ఎన్నుకున్న సందర్భంగా ఎమ్మెల్యేతో ఆప్యాయ భేటీ
- ఎమ్మెల్యే ను సత్కరించి పలు అంశాల పై చర్చ
- రామడుగు గ్రామ నిధులు మంజూరు చేయండి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**




ధర్పల్లి మండలం రామడుగు గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఇటీవల నూతనంగా ఎన్నిక కాగా శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వీడీసీ అధ్యక్షులు భూమన్న, ఉపాధ్యక్షులు నరేంద్ర ఇతర సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ నేతృత్వంలో ఎమ్మెల్యే ను తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి.. అభినందించారు. గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కార్యవర్గ సభ్యులు కే.రాజన్న, దూమల నర్సారెడ్డి, రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు

**ఎంపీ ఈటల**

**మన దునియా,హైదరాబాద్:జులై 10**




కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఎం జి డి నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు..

## హరీశ్ కాంగ్రెస్‌లోకి వస్తానంటే చర్చిస్తాం: మహేశ్ కుమార్

**మన దునియా,హైదరాబాద్,జులై 10**



మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై..

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు..

# ప్రతి ఉద్యోగీ రక్షణ సూత్రాలు పాటించాలి






**మన దునియా,, జూలై 10, మంచిర్యాల జిల్లా**

మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో శుక్రవారం బెల్లంపల్లి,మందమర్రి ఏరియాల 24వ వార్షిక త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు, డీఎంఎస్ అధికారులతో కలిసి ఇల్లందు క్లబ్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.?ఈ సమావేశంలో డీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్, డీడీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. రమేష్, కార్పోరేట్ సేఫ్టీ జీఎం సాయిబాబు, మందమర్రి ఏరియా ఏఐటీయూసీ గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, గోలేటి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి డీజీఎంఎస్ (డి జి ఎం ఎస్) గీతాల ప్రదర్శన అనంతరం అందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని ప్రమాదాలలో మృతిచెందిన అమర కార్మికులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ప్రమాదాల నివారణే ధ్యేయం కావాలి: సాగేష్ కుమార్, డి ఎం ఎస్ (మైనింగ్) ఈ సందర్భంగా డీఎంఎస్ (మైనింగ్) శ్రీ సాగేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి భూగర్భ గనులు, వివిధ విభాగాలలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని సూచించారు. మందమర్రి ఏరియాలో ప్రమాదాల శాతాన్ని 'జీరో పర్సంటేజ్' కు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృషి చేయాలన్నారు. ఓపెన్ కాస్ట్, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యంత కీలకమైన ప్రదేశాలలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన ఉద్యోగులను మాత్రమే విధుల్లో నియమించాలని స్పష్టం చేశారు. అలాగే కార్మికుల వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణపై కూడా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. రక్షణ చర్యలపై పకడ్బందీగా ముందుకు: డైరెక్టర్ (పిఅండ్ పి) కే. వెంకటేశ్వర్లు,సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణిలో రక్షణ చర్యలపై యాజమాన్యం ఎక్కడా రాజీ పడకుండా, పకడ్బందీగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో, కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూనే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తున్నారని కొనియాడారు. ప్రతి గనిలో సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్: జీఎం సేఫ్టీ సాయిబాబా కార్పొరేట్ సేఫ్టీ జీఎం సాయిబాబా మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులకు, అధికారులకు ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి గనిలో పనిచేస్తున్న చివరి ఉద్యోగి వరకు 'సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్' (రక్షణ నియమావళి) స్పష్టంగా తెలిసేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నూతన సాంకేతికతను ఉపయోగించాలి: కార్మిక సంఘాల విన్నపం సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తాము తీసుకుంటున్న చొరవను డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. గనుల్లో కార్మికుల భద్రతను మరింత మెరుగుపరచడం కోసం అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను (న్యూ టెక్నాలజీ) పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని యాజమాన్యానికి సూచించారు. దీనిపై సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రక్షణ చర్యల్లో కార్మిక సంఘాలు ఇచ్చిన విలువైన సూచనలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఈ విస్తృత స్థాయి రక్షణ సమీక్షా సమావేశంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘు కుమార్, జీఎం (రెస్క్యూ) శ్రీనివాస్ రెడ్డి, సీఎంఓఏ ఐ ప్రెసిడెంట్ (మందమర్రి) ఎస్. రమేష్, సీఎంఓఏ ఐ ప్రెసిడెంట్ (బెల్లంపల్లి) ఎం. నరేందర్, ఏరియా ఏజెంట్లు, గని మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు, సేఫ్టీ ఆఫీసర్లు, యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు , పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయవాదమే భారతజాతికి శ్రీరామరక్ష







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

న్యాయవాద సమాజంలో జాతీయవాదాన్ని పెంపొందించడానికి అవిరళ శ్రమిస్తున్నట్లు న్యాయవాద పరిషత్ రాష్ట్ర కోశాధికారి హైకోర్టు న్యాయవాది మంగులాల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిచారు. ఇండియన్ పినల్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో నూతన చట్టాలకు ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో రూపకల్పన జరిగిందని ఆయన తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అనే మూడు భారత మూలాలు ఉన్న చట్టాలు దేశ గొప్పతనాన్నిచాటుతున్నాయని తెలిపారు. దేశ గొప్పతనం చట్టాలలోనే ఉన్నదని ఆయన అన్నారు. న్యాయవాదులకు న్యాయ విజ్ఞానం అందిచడంలో న్యాయవాద పరిషత్ కృషి చేస్తున్నాదని పేర్కొన్నారు. ప్రతి రంగంలో భారతీయ మూలలు నింపడమే నినాదంగా పరిషత్ పని విధానం ఉన్నదని అన్నారు. న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు న్యాయవాదుల సంక్షేమం కోసం సామాజిక బాధ్యత గా పని చేస్తున్నదని తెలిపారు. సమావేశంలో పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి కృష్ణనంద్ జిల్లా కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు ,రాజ్ కుమార్ సుబేధార్,సాయి రెడ్, గంగా ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, మాణిక్ రాజు,విగ్నేష్, బిట్ల రవి, మద్దేపల్లి శంకర్, ఉదయ కృష్ణ,పిల్లి శ్రీకాంత్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
జులై । శనివారం । 11 । 2026


# బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యం.

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.**
**పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి.**
**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్**

**మన దునియా,మహబూబాబాద్:జులై 10**

బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన భరోసా సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, బాధితులకు న్యాయ, వైద్య, మానసిక పరామర్శ, రక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నివారణకు పాఠశాల స్థాయిలోనే పోక్సో (POCSO) చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తమ హక్కులు, రక్షణ చట్టాలు, గుడ్ టచ్––బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం కలిగేలా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమం విషయంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. "అధికారులందరూ సమన్వయంతో పని



చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం అందుతుందని, ప్రతి శాఖ ఒకరికొకరు సహకరిస్తూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు . అలాగే సమాజంలో శాశ్వత మార్పు కోసం పాఠశాల స్థాయిలోనే పిల్లలకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్య నారాయణ మూర్తి , జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డా.శ్రీనివాస్ , బాల రక్షక్ భవన్ కోఆర్డినేటర్ చైతన్య , డి.ఎల్.ఎస్.ఏ అడ్వకేట్ రాజ్ కృష్ణ, భరోసా కేంద్రం, సఖీ కేంద్రం, షీ – టీమ్స్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలి





**రిటైర్డ్ ఉద్యోగులు, ఎన్ సీ సీ క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటును అందించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శు క్రవారం సాయంత్రం నిజామాబాద్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఎన్ సీ సీ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎస్ఐర్ అమలులో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఒకింత పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఎన్ సీ సీ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎస్ఐర్ అమలులో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఒకింత వెనుకబడి ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఈ దిశగా రిటైర్డ్ ఉద్యోగులు, ఎన్ సీ సీ క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థలు కూడా సహకారం అందించాలని కోరారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారం సరైన విధంగా నింపి సకాలంలో బీ ఎల్ ఓ లకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. గత 2002 ఎస్ ఐ ఆర్ జాబితా వివరాలను బీఎల్ యాప్ ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్ సైట్ నుండి



పొందవచ్చని సూచించారు. ఒకవేళ ఆ వివరాలు లభించని సూచించారు. ఒకవేళ ఆ వివరాలు లభించని వారు ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని జత చేస్తూ ఎన్యూమరేషన్ ఫారం అందించవచ్చని సూచించారు. ఈ విషయాలపై ఓటర్లను అవగాహన కల్పిస్తూ ప్రతి ఓటరు గడువు కంటే ముందే ఎన్యూమరేషన్ ఫారంలు అందించేలా చూడాలన్నారు. అప్పుడే అబ్సెంట్, షిఫ్టెడ్, డిలీట్, డెత్ ఓట్లను గుర్తించేందుకు వీలవుతుందని, ఎన్యూమరేషన్ ఫారంల డిజిటలైజ్ సకాలంలో జరుగుతుందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను అందించని ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుండి తొలగించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం బీ ఎల్ ఓ లకు అందించేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీవైఎస్ఓ పవన్ కుమార్, ఎన్ సీ సీ అధికారి రాజశేఖర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

## హరియాణాలో భారీ ఎన్ కౌంటర్!

**మన దునియా,హరియాణా,గురుగ్రామ్:జులై 10**

హరియాణాలోని గురుగ్రామ్‌లో గురువారం రాత్రి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గ్యాంగ్ స్టర్లకు పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి, కాల్పుల్లో నలుగురు గ్యాంగ్‌స్టర్లు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఎస్‌యూవీలో కొందరు సాయుధులైన వ్యక్తు లు ఆ ప్రాంతంలో సంచరిస్తున్నట్టు సమాచారం రావడంతో,దీంతో, పోలీసులు సుశాంత్ లోక్ ఫేజ్–2 ప్రాంతం లో గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో వ్యాపారి ఇంటిముందు గ్యాం గ్‌స్టర్లు అత్యాధునిక తుపాకీతో కాల్పులు ప్రారంభించారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం లో ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసుల కాల్పుల్లో దీపక్ నందల్ ముఠాకు చెందిన నలుగురు గ్యాంగ్‌స్టర్లు మరణించ గా ఒక క్రిమినల్ గాయ పడ్డాడు. ముగ్గురు పోలీసులకు కూడా తూటా గాయాలయ్యా యి. కొద్ది రోజులుగా ఆ వ్యాపారికి విదేశీ గ్యాంగ్‌ల నుంచి బెదిరింపులువస్తున్న ట్టు కూడా పోలీసులు గుర్తించారు. ఈ ఉదం తంలో కాల్పులకు



తెగబడ్డ వారి వివరాలు, వారి నేర చరిత్ర గురించి త్వరలో వెల్లడిస్తామని పోలీసు శాఖ ప్రతినిధి తెలిపారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**మన దునియా,సికింద్రాబాద్:జులై 10**

సికింద్రాబాద్: శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర–2026 విజయవంతమైన నిర్వహణకు సంబంధించి మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వకర్మ ఫంక్షన్ హాల్‌లో ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య, ఏసీపీ చ. శ్రీధర్, మహంకాళి ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉజ్జయిని మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, పలహారం బండి, తొటెలు, వెల్కమ్ స్టేజ్ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు కూడా సమావేశానికి హాజరయ్యారు. బోనాల జాతరను వైభవంగా, ప్రశాంతంగా, భద్రతా ప్రమాణాలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్, భద్రత, ఇతర సమన్వయ చర్యలపై విస్తృతంగా చర్చించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని డీసీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు.




## యువకుడి మర్మాంగాలు నలిపి హతమార్చిన స్నేహితులు

- **గంజాయి వ్యాపారంలో వివాదాలు, ఓ అమ్మాయి విషయంలో జరిగిన గొడవ కారణంగా హత్య చేసినట్టు గుర్తింపు**

**మన దునియా,హైదరాబాద్:జులై 10**

హైదరాబాద్ -- పసుమాములలో తన తల్లితో కలిసి నివసిస్తూ, గంజాయికి బానిసగా మారి గంజాయి వ్యాపారం కూడా చేస్తున్న నిషాని సుహాస్(22) అనే యువకుడుగతంలో సికింద్రాబాద్ ప్రాంతంలో నివసిస్తుండగా, కొడుకు తప్పుదోవ పడుతున్నాడని,




భర్త చనిపోయినా కూతురు పెళ్లి చేసి, పసుమాములలో సొంత ఇల్లు కొని అక్కడికి మకాం మార్చిన సుహాస్ తల్లి ఫోన్ లేకపోవడంతో తన స్నేహితులు రాకేష్, పరుశురాం, రాజులలో ఒకరి ఫోన్ తీసుకొని, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అతని లవర్‌కు అసభ్యకర మెసేజెస్ పంపడం మొదలు పెట్టిన సుహాస్‌సదరు యువతి ఈ విషయాన్ని తన బాయ్ ఫ్రెండ్‌కు చెప్పడంతో, సుహాస్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్న అతని స్నేహితులుగతంలో గంజాయి వ్యాపారంలో వారి మధ్య ఉన్న లావాదేవీల వివాదాలు బయటికి తీసి, సుహాస్‌తో గొడవ పెట్టుకోసాగిన యువకులు బుధవారం తెల్లవారుజామున పసుమాముల వెళ్లి, మాట్లాడాలని సుహాస్‌ను ఊరి శివారులో ఉన్న మర్రి చెట్టు వద్దకు తీసుకెళ్లి దాడి చేసిన రాకేష్, పరుశురాం, రాజు, మరో వ్యక్తి భయంతో పారిపోతున్నా కూడా వదలకుండా, వెంటపడి సుహాస్ మర్మాంగాలు నలిపి చనిపోయేవరకు కొట్టి, అక్కడే వదిలేసి వెళ్ళిన నిందితులు సుహాస్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసి, ఇతరుల కోసం గాలిస్తున్న పోలీసులు ఉన్నారు

## మద్యం మత్తులో బస్సు ఎత్తికెళ్ళిన మరో మందుబాబు!

**మన దునియా,జనగామ:జులై 10**

మద్యం మత్తులో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. జనగామ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును ఎత్తుకెళ్లాడు. సూర్యాపేట వైపు దాదాపు 21 కిలో మీటర్లు నడుపుకుం టూ వెళ్లిన తర్వాత బస్సు అదుపు తప్పడంతో సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. పాలకుర్తికి చెందిన వెంకన్న గురువారం రాత్రి జనగామ బస్టాండ్‌లో పార్క్ చేసి ఉన్న ఆర్టీసీ బస్సును తీసుకుని సూర్యాపేట వైపు దాదాపు 21కిలో మీటర్లు వెళ్లాడు. సింగరాజుపల్లి టోల్‌ప్లాజా సమీపానికి చేరుకున్న తర్వాత బస్సు అదుపుతప్ప డంతో రోడ్డుపక్కన ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. దీంతో బస్సు అక్కడే ఆగిపోయింది. గమనించినఅక్కడ ఉన్నవారు అతన్ని




ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో టోల్ గేట్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడం తో సమాచారం అందు కున్న పోలీసులు ఘట నాస్థలికి చేరుకుని వెంకన్నను విచారిం చారు. డిపో నుంచి బస్సును ఎందుకు తీసుకొచ్చావని ప్రశ్నిచంగా..ఊరికే ట్రయల్ వేద్దామని బస్సు నడిపానని మందు బాబు సమాధానమి చ్చాడు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించం





**పోలీస్ కమిషనర్ , సాయి చైతన్య,వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్మూర్ సబ్ డివిజన్ నిర్మల్, జగిత్యాల జిల్లా సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడి సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందితో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్,శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతి పై సీపీ సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమీక్షా సమావేశం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ నిర్వహించగా ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ, సర్కిల్




ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్. ఓలు, ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య, మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని, చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని, వాహనాల తనిఖీలు, చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య, హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, , రౌడీషీటర్లు, పాత నేరస్తులు, బెయిల్పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి, సి.సి.ఆర్.బి ఏ.సి.పి గురునాయుడు, సి.సి.ఆర్బి ఇన్స్ పెక్టర్ ఆర్.అంజయ్య, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి, భీంగల్ సి.ఐ సత్యనారాయణ గౌడ్, కమ్మర్ పల్లి ఎస్సై సతీష్, యర్గట్ల ఎస్సై రాజేశ్వర్, మోర్తాడ్ ఎస్సై పి.రాము, భీంగల్ ఎస్సై తిరుపతి, మెండోరా ఎస్సై సుహాసిని, ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్, బాల్కొండ ఎస్సై శైలేందర్, వేల్పూర్ ఎస్సై బి.సంజీవ్, నందిపేట ఎస్సై వినయ్, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం తహసీల్దార్, మూలపాడు వీఆర్వో సస్పెన్షన్

**మన దునియా,ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం:జులై 10**



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై. వెంకటేశ్వర్లు, మూలపాడు వీఆర్వో నరేంద్రలను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు...తహసీల్దార్ కార్యాలయంలో భారీ అవినీతి జరుగుతోందని, రూ. లక్షలు తీసుకుని ఎఫ్ఎంసీలు మంజూరు చేస్తున్నారని, కొటికలపూడి గ్రామానికి చెందిన ఒకరికి నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు ఎఫ్ఎంసీ మంజూరు చేశారని...అలాగే మూలపాడు వీఆర్వో నరేంద్రతో కలిసి పలు అక్రమాలకు పాల్పడినట్లు వెలువడిన కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు...విచారణలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వీఆర్వో నరేంద్రపై వచ్చిన అవినీతి ఆరోపణలు వాస్తవమేనని తేలడంతో వారిద్దరినీ తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఉత్తర్వులు జారీ చేశారు...ఈ చర్యతో రెవెన్యూ శాఖలో అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసినట్లైంది...

# సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సిపిఎస్ఇయు) జన జాగరణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సిపిఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు**

**జులై 28న ములుగు కి రానున్న యాత్ర**




**మన దునియా, వాజేడు ,జులై 10**

ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సి పి ఈ యు) ఆధ్వర్యంలో జన జాగరణ యాత్ర గోడ పత్రికను ఈరోజు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మరియు ప్రధాన ఉపాధ్యాయులు ఆనందరావు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పి ఆర్ టి యు -టి ఎస్ బాధ్యులు జన జాగరణ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఇరు సంఘాల నాయకులు మాట్లాడుతూ సి పీఎస్ ని రద్దుచేసి ఓ పి ఎస్ ని పునరుద్ధరింప చేయాలని డిమాండ్ చేస్తూ సి పిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మీదుగా జరుగుతున్న జనజాగరణ యాత్ర జులై 28 మంగళవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు ములుగు జిల్లాకు చేరుకుంటుంది అని ఈ కార్యక్రమానికి సి పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరికీ హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సి పి ఎస్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సి పి ఎస్ ఇ యు) ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవిక్రాంత్ రాష్ట్ర కార్యదర్శి గుల్ల గట్టు సంజీవ పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం వాజేడు మండల అధ్యక్షులు కోరిక స్వరూప్ సింగ్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి: జనసేన మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా: జులై 10:**




మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గ్రామాల్లో పాల ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్ల కంటే మద్యం సులభంగా లభించే పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్ అన్నారు.గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యం మత్తుకు బానిసలవుతోందని ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించిన అనంతరం కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులతో గొడవలు, దాడులు జరుగుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి, నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి, యువత మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.అవసరమైతే దీనికి మరింత ఆకర్షణీయమైన పత్రికా హెడ్డింగ్ కూడా సూచించగలను.

# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (స్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (స్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# క్రికెట్ మక్కాలో తొలిసారి మహిళల టెస్ట్.. టాస్ గెలిచిన ఇంగ్లండ్.. భారత జట్టులో తెలుగమ్మాయి అరంగేట్రం

**లార్డ్స్‌లో తొలిసారిగా జరుగుతున్న చారిత్రక మహిళల టెస్టు**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టు**

**భారత జట్టులో తెలుగమ్మాయి శ్రీ చరణి అరంగేట్రం**

**ఇంగ్లండ్ జట్టులో ఇద్దరు కొత్త ముఖాలు, టామీ బ్యూమాంట్‌కు చివరి మ్యాచ్**

**పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందన్న అంచనాలతో ఇంగ్లండ్ ఫీల్డింగ్ నిర్ణయం**



క్రికెట్ మక్కాగా పిలిచే లండన్‌లోని చారిత్రక లార్డ్స్ మైదానంలో నేడు సరికొత్త అధ్యాయం లిఖితమైంది. భారత్, ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో మహిళల టెస్టు మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి కావడంతో ఈ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చారిత్రాత్మక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సివర్-బ్రంట్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుని, భారత జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఇక, ఈ మ్యాచ్ ద్వారా భారత జట్టులో స్పిన్నర్, తెలుగమ్మాయి శ్రీ చరణి టెస్టు అరంగేట్రం చేయడం విశేషం.టాస్ గెలిచిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సివర్-బ్రంట్ మాట్లాడుతూ.. "ప్రస్తుతం వికెట్ నుంచి బౌలర్లు ప్రయోజనం పొందగలరు. అందుకే బౌలింగ్ ఎంచుకున్నాం. ఇది మాకు చాలా ప్రత్యేకమైన సందర్భం. గతంలో అద్భుతమైన క్రీడాకారిణుల నుంచి వారసత్వాన్ని అందుకుని ఈ జట్టును ముందుకు తీసుకెళుతున్నాం" అని తెలిపింది. ఈ మ్యాచ్ ద్వారా ఆల్ రౌండర్ ఆలిస్ క్యాప్సే, ఆఫ్ స్పిన్నర్ మ్యాడీ విలియర్స్ అరంగేట్రం చేస్తున్నారని, ఓపెనర్ టామీ బ్యూమాంట్‌కు ఇదే చివరి అంతర్జాతీయ మ్యాచ్ అని ఆమె వెల్లడించింది.భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "బోర్డుపై పరుగులు నమోదు చేయడానికి ఇది మాకు గొప్ప అవకాశం. లార్డ్స్‌లో ఆడటం మాకు దక్కిన పెద్ద గౌరవం. మేమంతా చాలా ఉత్సాహంగా ఉన్నాం. ఇద్దరు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్ల కూర్పుతో బరిలోకి దిగుతున్నాం" అని వివరించింది. ఈ మ్యాచ్‌లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఎన్ శ్రీ చరణి టెస్టు అరంగేట్రం చేస్తుండగా, మోకాలి గాయం కారణంగా ప్రతీక రావల్ దూరమవ్వడంతో ఆమె స్థానంలో యాస్తికా భాటియా మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తుందని హర్మన్‌ప్రీత్ తెలిపింది.పిచ్ నివేదికను పరిశీలిస్తే.. పిచ్‌పై 7 మిల్లీమీటర్ల పచ్చిక ఉందని, ఇది ఆరంభంలో సీమర్లకు సహకరిస్తుందని కామెంటేటర్ సైమన్ డౌల్ విశ్లేషించాడు. పిచ్ కాస్త స్పాంజీగా అనిపిస్తోందని, బంతి నెమ్మదిగా జారుతుందని పేర్కొన్నాడు. గతంలో లెజెండరీ స్పిన్నర్ షేన్ వార్న్ చెప్పినట్లుగా, పిచ్‌పై సీమ్ కదలిక ఉంటే స్పిన్‌కు కూడా అనుకూలిస్తుందని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో బౌలర్లు కాస్త ఫుల్లర్ లెంగ్త్‌లో బంతులు వేయాల్సి ఉంటుందని డౌల్ సూచించాడు.

తుది జట్ల వివరాలు:

భారత జట్టు: స్మృతి మంధాన, షఫాలీ వర్మ, యాస్తికా భాటియా, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, సయాలీ సత్ఘరే, స్నేహ్ రాణా, ఎన్ శ్రీ చరణి, క్రాంతి గౌడ్. ఇంగ్లండ్ జట్టు: టామీ బ్యూమాంట్, మయా బౌచియర్, హీథర్ నైట్, నాట్ సివర్-బ్రంట్ (కెప్టెన్), ఆలిస్ క్యాప్సే, అమీ జోన్స్ (వికెట్ కీపర్), మ్యాడీ విలియర్స్, సోఫీ ఎక్లెస్టోన్, ఇస్సీ వాంగ్, లారెన్ బెల్, లారెన్ ఫిలర్.

# టీమిండియా ఓటమికి కారణం అదేనా?..

**వైభవ్ ఎంపికపై పార్థివ్ పటేల్ కీలక వ్యాఖ్యలు!**

**ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు జట్టు ఎంపికపై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ విశ్లేషణ**

**శాంసన్‌ను తప్పించి వైభవ్‌కు అవకాశం ఇవ్వడం భావోద్వేగ నిర్ణయమని వెల్లడి**

**అరంగేట్రం చేసిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ వరుసగా విఫలం**

**సంజూ కెరీర్‌లో స్థిరత్వం లేకపోవడమే అతనికి పెద్ద సమస్యగా మారిందన్న అభిప్రాయం**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్-బ్యాటర్ సంజూ శాంసన్‌ను పక్కనపెట్టి, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం వెనుక లాజిక్ కంటే భావోద్వేగమే ఎక్కువగా ఉందని భారత మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయం జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపిందని, టీమిండియా సిరీస్ కోల్పోవడానికి ఇదొక కారణంగా నిలిచిందని విశ్లేషించాడు.ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓడిపోయిన భారత్, 0-3 తేడాతో సిరీస్‌ను ఇంగ్లండ్‌కు అప్పగించింది. నాలుగో టీ20లో 9 వికెట్ల తేడాతో గెలిచిన ఇంగ్లండ్, భారత్‌పై తమ మొట్టమొదటి ద్వైపాక్షిక టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో జట్టు ఎంపికపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జట్టులోకి వచ్చిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అరంగేట్రం మ్యాచ్‌లో 14 పరుగులు, మూడో టీ20లో 13 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. నిన్నటి నాలుగో మ్యాచ్‌లోనూ 15 పరుగులే చేశాడు.ఈ విషయంపై జియో హాట్‌స్టార్‌తో మాట్లాడుతూ పార్థివ్ పటేల్ తన విశ్లేషణను పంచుకున్నాడు. "జట్టు నుంచి ఎందుకు ఎప్పుడూ సంజూ శాంసన్‌నే తప్పిస్తారు? గత 11-12 ఏళ్లుగా అతని కెరీర్‌ను గమనిస్తే, స్థిరత్వం అనే ప్రశ్నే అతడిని వెంటాడుతోంది. సుదీర్ఘ కెరీర్‌లో కేవలం ఒకే ఒక్క ఐపీఎల్ సీజన్‌లో 500కు పైగా పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఒక మ్యాచ్‌లో రాణిస్తే, మరో మ్యాచ్‌లో విఫలమవుతాడు. జట్టు ఎంపిక సమయంలో ఈ అంశమే ప్రధాన పాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నాడు."జట్టు ఎంపికలో ఒక్కోసారి వేగంగా పరుగులు చేయని ఆటగాడిని లేదా స్థిరత్వం లేని ఆటగాడిని పక్కనపెడతారు. కానీ, నిర్ణయాలు లాజిక్, భావోద్వేగం రెండింటినీ బట్టి తీసుకోలేరు. భావోద్వేగంతో చూస్తే, వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం సరైనదే. కానీ, పూర్తిగా లాజిక్ తో ఆలోచిస్తే, సంజూ శాంసన్‌ను ఎందుకు పక్కనపెట్టారు? అందుకే ఇది భావోద్వేగంతో తీసుకున్న నిర్ణయమని నేను భావిస్తున్నా" అని పార్థివ్ వివరించాడు.భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు అధికంగా ఉండటం వల్లే ఇలాంటి చర్చలు నిరంతరం జరుగుతాయని పార్థివ్ అన్నాడు. "జట్టులో లేని ఆటగాడు ఉండుంటే ఫలితం మరోలా ఉండేదని మనం ఎప్పుడూ అనుకుంటాం. గత టీ20 ప్రపంచకప్‌లో శ్రేయస్ అయ్యర్ లేనప్పుడు, 'అయ్యర్ ఎందుకు లేడు?' అని అందరూ ప్రశ్నించారు. ఇప్పుడు అతను జట్టులో ఉంటే, రజత్ పాటిదార్ ఉండాలని అంటున్నారు. ఈ సిరీస్ ప్రారంభమైనప్పటి నుంచి 'వైభవ్‌కు అవకాశం ఇవ్వండి' అని అందరూ అన్నారు. ఇప్పుడు అతను ఆడుతుంటే, 'సంజూ ఎందుకు ఆడటం లేదు?' అని అడుగుతున్నారు. ఇది మన సహజ ప్రవృత్తి" అని పార్థివ్ విశ్లేషించాడు.





# సిక్సర్ల మోజు తగ్గించుకోవాలి.. వైభవ్, అభిషేక్‌పై బీసీసీఐ ఫోకస్!



ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై బీసీసీఐ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరి దూకుడు బ్యాటింగ్, భారీ షాట్లపై ఆధారపడే ధోరణిని బోర్డు నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. "అభిషేక్, వైభవ్‌కు సిక్సర్లు బాదే సామర్థ్యం అద్భుతంగా ఉంది. కానీ ఆ ఉత్సాహాన్ని నియంత్రించుకోవడం కూడా నేర్చుకోవాలి" అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి వ్యాఖ్యానించినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి.15 ఏళ్ల వయసులోనే భారత్ తరపున అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఇంగ్లండ్ సిరీస్‌లో 14, 13, 15 పరుగులకే పరిమితమయ్యాడు. అయితే ఐపీఎల్-2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 పరుగులు, 72 సిక్సర్లతో అదరగొట్టిన అతడు ఆరెంజ్ క్యాప్‌తో పాటు పలు అవార్డులు కూడా గెలుచుకున్నాడు. మరోవైపు అభిషేక్ శర్మ మాత్రం ఇంగ్లండ్ సిరీస్‌లో 59, 43, 10, 16 పరుగులు చేసినా మ్యాచ్‌ను మలుపుతిప్పే ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. దీంతో యువ ఓపెనర్ల దూకుడుతో పాటు పరిస్థితులకు తగ్గట్టుగా ఇన్నింగ్స్‌ను నిర్మించుకునే నైపుణ్యాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# కోచ్ గంభీర్ పదవికి గండం?..

## టీమిండియా ప్రదర్శనపై బోర్డు సీరియస్!

**ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ కోల్పోయిన టీమిండియా**

**ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది ప్రదర్శనపై బీసీసీఐ సమీక్ష**

**హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పదవిపై కూడా పడనున్న ప్రభావం**

**కెప్టెన్సీ మార్పు తర్వాత వరుసగా రెండో సిరీస్ ఓటమి**

**భారత్‌పై ఇంగ్లండ్‌కు ఇదే తొలి ద్వైపాక్షిక టీ20 సిరీస్ విజయం**

ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత జట్టు కోల్పోవడంతో బీసీసీఐ తీవ్రంగా స్పందించింది. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది ప్రదర్శనపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పదవి కూడా పరిశీలనలో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. గంభీర్ కాంట్రాక్టు 2027 వరకు ఉన్నప్పటికీ, జట్టు వరుస వైఫల్యాల నేపథ్యంలో అతని పనితీరును కూడా సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని టీమిండియా, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బ్రిస్టల్‌లో జరిగిన నాలుగో టీ20లో 9 వికెట్ల తేడాతో ఘోర పరాజయం పాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. సిరీస్‌లోని తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, రెండో మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో, మూడో మ్యాచ్‌లో ఏకంగా 125 పరుగుల భారీ తేడాతో భారత్ ఓడిపోయింది. మూడో మ్యాచ్‌లో 202 పరుగుల లక్ష్య ఛేదనలో కేవలం 76 పరుగులకే కుప్పకూలడం జట్టు పేలవ బ్యాటింగ్‌కు అద్దం పట్టింది.ప్రస్తుత టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా ఉన్న టీమిండియాకు ఇది వరుసగా రెండో టీ20 సిరీస్ ఓటమి కావడం గమనార్హం. ఇంగ్లండ్ పర్యటనకు ముందు, పసికూన ఐర్లాండ్ చేతిలో భారత్ 2-0 తేడాతో సిరీస్ కోల్పోయింది. ఐర్లాండ్‌పై భారత జట్టుకు అదే తొలి సిరీస్ పరాజయం. ఈ రెండు సిరీస్ ఓటములు ఒక కీలక మార్పు తర్వాత చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది. 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించి, అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు బీసీసీఐ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ఈ సాహసోపేత నిర్ణయం తర్వాత జట్టు వరుసగా విఫలమవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే.. రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లున్న ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో భారత్‌పై ఇంగ్లండ్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఈ నేపథ్యంలో జట్టులో సమూల మార్పులు ఉంటాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. త్వరలో జరగనున్న సమీక్ష తర్వాత బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని క్రీడా వర్గాలు భావిస్తున్నాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మూడో సినిమాతో వస్తున్న రోషన్ కనకాల.. ఈసారి సైన్స్ ఫిక్షన్‌తో ప్రయోగం!




రాజీవ్ కనకాల, సుమ దంపతుల కుమారుడు రోషన్ కనకాల తన మూడో సినిమాను అధికారికంగా ప్రారంభించాడు. 'బబుల్‌గమ్', 'మోగ్లి' చిత్రాలతో హీరోగా పరిచయమైనా, ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో, తన కెరీర్‌కు కీలకమైన మూడో సినిమా కోసం రోషన్ ఒక వినూత్నమైన సైన్స్ ఫిక్షన్ కథను ఎంచుకున్నాడు. ఈ చిత్రానికి ప్రయోగాత్మక సినిమాలకు పేరుగాంచిన దర్శకుడు విఐ ఆనంద్ కథ అందించడంతో పాటు సమర్పకుడిగా కూడా వ్యవహరిస్తున్నాడు. విజయ్ కె. కమ్మిశెట్టి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలు. హైదరాబాద్‌లో జరిగిన ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథిగా హాజరై తొలి క్లాప్ కొట్టాడు. ఈ సినిమాకు 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలకు పనిచేసిన దిగ్గజ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ పనిచేస్తుండటం విశేషం. సైన్స్ ఫిక్షన్, రొమాంటిక్ కామెడీ, ఫాంటసీ అంశాలతో భారీ బడ్జెట్, ఉన్నత సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రోషన్ సరసన గహజీ షిజు కున్నత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్య, సుదర్శన్, రవితేజ నన్నిమాల ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన ఈ హై-కాన్సెప్ట్ ఎంటర్‌టైనర్‌తో రోషన్ కమర్షియల్‌గా మంచి బ్రేక్ అందుకుంటాడని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ నెలాఖరు నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ ప్రాజెక్ట్‌తోనైనా రోషన్ విజయం సాధిస్తాడేమో చూడాలి.

## అఖిల్ 'లెనిన్'కు హిట్ టాక్.. .. భావోద్వేగంతో కొడుకును హత్తుకున్న నాగార్జున

'లెనిన్' చిత్రానికి తొలిరోజే పాజిటివ్ టాక్

విజయంతో భావోద్వేగానికి గురైన అఖిల్, నాగార్జున

ఏఎన్నార్ విగ్రహం వద్ద తండ్రీకొడుకుల ఆలింగనం

సినిమాకు జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణ

అక్కినేని అఖిల్ ఎట్టకేలకు ఘనవిజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' శుక్రవారం విడుదలై, తొలి ఆట నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. ఈ విజయంతో అక్కినేని కుటుంబంతో పాటు అన్నపూర్ణ స్టూడియోస్‌లో పండుగ వాతావరణం నెలకొంది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత లభించిన ఈ విజయంతో తండ్రీకొడుకులు నాగార్జున, అఖిల్ ఇరువురూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఒక వీడియోను పంచుకుంది. స్టూడియో ఆవరణలోని అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం వద్ద అఖిల్, నాగార్జున ఒకరినొకరు పరస్పరం ఆలింగనం చేసుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం చిత్ర బృందం కేక్ కట్ చేసి, పూల వర్షం మధ్య ఈ విజయాన్ని వేడుకగా జరుపుకుంది. 'లెనిన్ - విజయానంతరం భావోద్వేగం' అని, 'ప్రేక్షకుల ఆదరణే అతిపెద్ద విజయం' అని స్టూడియో ఈ సందర్భంగా పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత అఖిల్ ఈ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రానికి స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించారు.



# టాలీవుడ్‌లో వారసులపై సమంత వ్యాఖ్యలు మరోసారి వైరల్

టాలీవుడ్‌లో నెపోటిజంపై సమంత గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశం

వారసులైనా, బయటివారైనా అందరికీ వారి సొంత సవాళ్లు ఉంటాయని వెల్లడి

స్టార్ కిడ్స్ ఒత్తిడి ఎక్కువగా ఎదుర్కొంటారని, వారి వైఫల్యం అందరికీ తెలుస్తుందని వ్యాఖ్య

సినిమా భవిష్యత్తు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం



సినీ పరిశ్రమలో తరచుగా వినిపించే 'నెపోటిజం' (వారసత్వం)పై స్టార్ హీరోయిన్ సమంత గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. పరిశ్రమలో వారసులైనా, బయటి నుంచి వచ్చినా ప్రతి ఒక్కరికీ వారి సొంత సవాళ్లు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రముఖ టాక్ షో 'కాఫీ విత్ కరణ్'లో సమంత తొలిసారి పాల్గొన్నప్పుడు, హోస్ట్ కరణ్ జోహార్ ఆమెను నెపోటిజంపై ప్రశ్నించారు. "తెలుగు పరిశ్రమలో హీరోల కొడుకులు, మేనల్లుళ్లు సులభంగా హీరోలవుతారు. విజయ్ దేవరకొండ లాంటి కొద్దిమంది మాత్రమే బయటి నుంచి వచ్చి నిలదొక్కుకున్నారు. దీనిపై మీరేమంటారు?" అని అడిగారు. దీనికి సమంత స్పందిస్తూ.. "వారసులు అయినా, బయటి నుంచి వచ్చిన వాళ్లయినా ప్రతి ఒక్కరికీ వారి సొంత సమస్యలు ఉంటాయి. అందరూ వాటిని ఎదుర్కోవాల్సిందే" అని అన్నారు. స్టార్ కిడ్స్‌కు కెరీర్ ఆరంభంలోనే ఒక అడ్వాంటేజ్ ఉంటుందన్న వాదనపైనా ఆమె మాట్లాడారు. సినీ కుటుంబం నుంచి వచ్చిన వారిపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని, వారి ప్రతి కదలికను ప్రేక్షకులు, పరిశ్రమ గమనిస్తుండడం జరుగుతుందని చెప్పారు. "నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఫెయిల్ అయితే, ఆ విషయం మా అమ్మానాన్నలకు, సోదరులకు మాత్రమే తెలిసేది. కానీ, ఒక స్టార్ కిడ్ ఫెయిల్ అయితే ఆ విషయం దేశం మొత్తానికి తెలుస్తుంది" అని సమంత వివరించారు. చివరకు అంతా ప్రేక్షకుల ఆదరణ మీదే ఆధారపడి ఉంటుందని, అంతిమ నిర్ణయం ఎప్పుడూ వారి చేతుల్లోనే ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. 2010లో 'ఏ మాయ చేసావె' చిత్రంతో అరంగేట్రం చేసిన సమంత.. దూకుడు, రంగస్థలం వంటి అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం ఇటీవల విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది.



## ఇంకో కారు కొనడానికి ముద్దు సీన్లలో నటించాలా?: వ్యక్తిగత విలువలపై సాయి పల్లవి వ్యాఖ్యలు

మలయాళ చిత్రం 'ప్రేమమ్'లో మలర్ పాత్రతో కెరీర్ ప్రారంభించి, శేఖర్ కమ్ముల 'ఫిదా' సినిమాతో టాలీవుడ్‌లో 'లేడీ పవర్ స్టార్'గా గుర్తింపు తెచ్చుకున్న నటి సాయి పల్లవి. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అగ్ర కథానాయికగా దూసుకుపోతున్నా, గ్లామర్ పాత్రలకు, కమర్షియల్ హంగులకు దూరంగా ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సినిమాల్లో ముద్దు సన్నివేశాలు, ఇంటిమేట్ సీన్లపై ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో యాంకర్.. "దర్శకులు ఎప్పుడైనా మిమ్మల్ని ముద్దు సన్నివేశాల్లో నటించమని అడిగారా? అలా చేయకూడదని ఎందుకు నిర్ణయించుకున్నారు ?" అని ప్రశ్నించగా, సాయి పల్లవి ఎంతో నిజాయతీగా, కుండబద్దలు కొట్టినట్లు సమాధానమిచ్చారు. "అవును, చాలా మంది దర్శకులు అడిగారు.. ఇప్పటికీ అడుగుతూనే ఉంటారు. నేను ముద్దు సీన్లు చేయనని తెలిసినా అలాంటి ఆఫర్లు వస్తుంటాయి. ఒకవేళ నాకు ఒక జీవిత భాగస్వామి లేదా బాయ్‌ఫ్రెండ్ ఉంటే, కేవలం నటన కోసమే అయినా నేను ఇంకొకరిని ముద్దు పెట్టుకోవడం నాకు సరైందిగా అనిపించదు. ఒక మనిషి సంతోషంగా బతకడానికి ఒక మంచి కుటుంబం, ఉండటానికి ఇల్లు, ప్రయాణించడానికి ఒక కారు ఉంటే చాలు. అవన్నీ భగవంతుడి దయ వల్ల నాకు ఇప్పటికే ఉన్నాయి. కేవలం ఇంకో కారు కొనడానికో, లగ్జరీ జీవితం గడపడానికో నా వ్యక్తిగత విలువలను వదులుకుని ఇంకొకరిని ముద్దు పెట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు. నా నటన చూసి మాత్రమే నన్ను సినిమాల్లోకి ఎంపిక చేసుకుంటే చేస్తాను. ఒకవేళ కథకు ముద్దు సీన్లు, ఇంటిమేట్ సన్నివేశాలే ముఖ్యం అనుకుంటే నా స్థానంలో వేరే ఎవరినైనా తీసుకోవచ్చు, అందులో నాకు ఎలాంటి అభ్యంతరం లేదు" అని స్పష్టం చేశారు. సాయి పల్లవి చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు, ఆమె అభిమానులు సానుకూలంగా స్పందిస్తున్నారు. డబ్బు, స్టార్‌డమ్ కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతాలకు, వ్యక్తిగత విలువలకు ప్రాధాన్యత ఇస్తున్న ఆమె వ్యక్తిత్వాన్ని అభినందిస్తూ.. 'దటీజ్ సాయి పల్లవి' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com